# ఘట్‌కేసర్‌లో అక్రమ నిర్మాణాల జోరు

- అనుమతులు 2 అంతస్తులకు... నిర్మాణం 5 అంతస్తులకు! ఘట్‌కేసర్‌లో బహిరంగ ఉల్లంఘనలు
- రాంపల్లిలో అక్రమ కట్టడాలు... మున్సిపల్ వ్యవస్థపై ప్రశ్నలు
- నోటీసులు ఉన్నా చర్యలు లేవు... టౌన్ ప్లానింగ్ అధికారులపై అవినీతి ఆరోపణలు..!
- ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం... అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు ఎప్పుడు?



**ఘట్‌కేసర్,ఏప్రిల్03 (నేటి దర్శిని):** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతూ స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో కట్టడాలు, షెడ్లు నిర్మించబడుతున్నాయి. ముఖ్యంగా 2 అంతస్తుల రెసిడెన్షియల్ అనుమతితో 5 అంతస్తుల వరకు, అక్రమ సెల్లార్లతో నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

**రాంపల్లిలో పెరుగుతున్న అనుమానాస్పద నిర్మాణాలు**

రాంపల్లి ప్రాంతంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే కన్వెన్షన్ హాల్ నిర్మాణం జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారుల పక్కన అక్రమ సెల్లార్లు, కమర్షియల్ నిర్మాణాలు సాగుతుండటం గమనార్హం. పార్కింగ్ సదుపాయాలు లేకుండా, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు.

**అధికారుల సహకారమే కారణమా?**

ఇంత పెద్ద స్థాయిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారం లేకుండా ఇవి సాధ్యం కాదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చైన్‌మెన్‌లకు, అధికారులకు లక్షల్లో మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నాగారం మున్సిపల్ పేరుతో మామూళ్ల ఆరోపణలు**

ఈ నిర్మాణాలకు సంబంధించి నాగారం మున్సిపల్ అధికారులకూ భారీగా లంచాలు అందినట్లు ప్రచారం జరుగుతోంది. అక్రమ నిర్మాణాల వ్యవహారంలో అవినీతి కీలక పాత్ర పోషించిందని స్థానికులు అంటున్నారు. విజిలెన్స్ విచారణ జరిపితే భారీ అవినీతి వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

అక్రమ నిర్మాణాల కారణంగా బిల్డింగ్ పర్మిషన్ ఫీజులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు, పన్నులు ప్రభుత్వానికి అందకుండా కోట్ల రూపాయల నష్టం జరుగుతోంది. ఇదే సమయంలో నిర్మాణదారులు, కొంతమంది అధికారులు లాభపడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కూల్చివేతలపై ప్రజల డిమాండ్**

రాంపల్లి చౌరస్తా వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇచ్చామని చెప్పి కాలక్షేపం చేయకుండా, వెంటనే నిర్మాణాలను నిలిపివేసి కూల్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**మున్సిపల్ కార్యాలయం అవినీతికి కేంద్రం?**

ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయం అవినీతికి కేంద్రబిందువుగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న పనుల కోసం సాధారణ ప్రజలు తిరుగుతుంటే, భారీ అక్రమ నిర్మాణాలకు మాత్రం అధికారుల సహకారం లభిస్తోందని ప్రజలు అంటున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే మున్సిపల్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# హాస్పిటల్లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 3 (నేటి దర్శిని బ్యూరో):** హాస్పిటల్ లో శుభ్రతను కచ్చితంగా పాటించాలని రోగులకు సమయానికి మెరుగైన వైద్య సేవలను అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో వైద్య సేవలు, మందుల లభ్యత ,శుభ్రత, రోగుల సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు .రోగులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో రేషన్ కార్డుల పై విచారణ...!



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ ఏప్రిల్ 3(నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో రేషన్ కార్డులపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి జిల్లాలోఅనర్హమైనవి గా గుర్తిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 28, 313 కార్డులు ఉన్నాయని ప్రతినెలా పేదలకు రేషన్ కార్డు ద్వారా 23, 785 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో 7,130 రేషన్ కార్డులను, హనుమకొండ జిల్లాలో 8,140 రేషన్ కార్డులు, జనగామ జిల్లాలో 5,040 రేషన్ కార్డులు, ములుగు జిల్లాలో 2,1 31 రేషన్ కార్డులు, మహబూబాబాద్ జిల్లాలో 3,8 0 2 రేషన్ కార్డులు, భూపాలపల్లి జిల్లాలో 2,0 70 రేషన్ కార్డులు అనర్హమైనవిగా గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటి ప్లేయర్స్ ,ఫోర్ వీలర్ ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులపై విచారణ జరుగుతున్నట్లు సమాచారం.

# ఎటపాక పంచాయతీ పాలక వర్గానికి వీడ్కోలు సభ...

**ఎటపాక: ఏప్రిల్ 3 (నేటి దర్శిని):** ఎటపాక పంచాయతీ లోని గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీని పరిపాలిస్తున్న తెలుగుదేశం పార్టీ సర్పంచ్ వార్డు మెంబర్లకు శుక్రవారం రాష్ట్ర నాయకులు ముప్వ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. అలాగే నూతనంగా ఎటపాక మేజర్ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా నియమించబడిన మండల ఎండిఓ ను కూడా పుష్ప గుచ్చం ఇచ్చి దుశ్యాలువ తో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రాష్ట్ర నాయకులు ముప్వ శ్రీనివాసరావు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్ ఎంపీపి దొంతు.మంగేశ్వరరావు మాట్లాడుతూ ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు ఎటువంటి అవినీతికి పాల్పడకుండా ప్రజలందరూ దగ్గర మన్ననలను పొంది





మరి పరిపాలన అందించారని ఇలాంటివారూ ఇంత త్వరగా పదవీకాలం ముగియడం పట్ల కొద్దిగా బాధగా ఉందని అన్నారు. కారం.వెంకటేశ్వర్లు తన జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోడేటి.రవికుమార్, ఐటీడీపీ చాంపియన్ బాచినేని.శ్రీకాంత్, పసుపులేటి రాంబాబు,వార్డ్ మెంబర్లు అలవాల. వెంకట్రావు , ఊకె రవి, సీసం వెంకటేశ్వర్లు , కొండిపాటి.శ్రీనివాసరావు ,పెద్దినేని వరలక్ష్మి, కాక. చిన్నక్క, తెలుగుదేశం పార్టీ నాయకులు ఊకె.ముత్తయ్య , ముప్వ.రాము,తుర్రం .సూర్యం,అనుగోజు. మురళి, దాడి.ప్రవీణ్, దాడి రమేష్ దాడి రామకృష్ణ ,పాలడుగు నవీన్, సగుర్తి ప్రసాదు, కళ్యాణం. రామక్రిష్ణ, కోడె కాంతారావు, గోసుల.వీర్రాజు,పాశం.రాజు,అది.సత్యనారాయణ,సోయం.సుక్రం, అనుగోజు.అశోక్ .సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి బైక్ ర్యాలీలో బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**చైతన్యపురి,ఏప్రిల్03 (నేటి దర్శిని):** హనుమాన్ జయంతి సందర్భంగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిలుపు మేరకు చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, యువకులు పెద్దఎత్తున ర్యాలీగా బి.యన్. రెడ్డి నగర్ వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, తోట మహేష్ యాదవ్, శివ ప్రకాష్, విశ్వప్రేమ్,ఆర్కే, జలంధర్, పులి కిరణ్, నరేష్, గణేష్, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# సింగరేణిలో గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎండీ సానుకూలత





**మంచిర్యాల జిల్లా , ఏప్రిల్ 3,(నేటి దర్శిని):** హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ చైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతిని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ పంతుల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల నిర్వహణ కోసం సింగరేణి పరిధిలోని 11 ఏరియాలకు, ఒక్కో ఏరియాకు లక్ష రూపాయల చొప్పున నిధులు మంజూరు చేసినందుకు సీఎండీకి సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గిరిజన ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తూ, సంస్థలో కొన్ని డిజిగ్నేషన్లలో రిజర్వేషన్ నియమాలు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల గిరిజన ఉద్యోగులు నష్టపోతున్నారని వివరించారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో ఉన్న దాదాపు 300కు పైగా బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.ముఖ్యంగా అధికారుల పదోన్నతుల్లో జు4 నుండి జు6 గ్రేడ్లలో క్లస్టర్, ఇంటర్-క్లస్టర్ విధానాల వల్ల రోస్టర్ పాటించకపోవడంతో గిరిజన అధికారులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని నిలిపివేసి రోస్టర్ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎండీ సానుకూలంగా స్పందించారు. దీనిపై త్వరలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించాలని సీడీఎన్ జీఎం శ్రీనివాస్‌కు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా సంఘం నేతలు దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌లను కలిసి గతంలో ప్రస్తావించిన పెండింగ్ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు దశరథ్, వైస్ ప్రెసిడెంట్ ఆంగోత్ భాస్కర్ రావు, జాయింట్ ట్రెజరర్ బి. సురేష్, మణుగూరు ఏరియా సెక్రటరీ భూక్య కిషన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత టైలరింగ్,బ్యూటీ పార్లర్ శిక్షణ



**హైద్రాబాద్, ఏప్రిల్ 04,(నేటిదర్శిని ):** సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ రంగారెడ్డి జిల్లా,చిల్కూర్ లో మహిళలకు ఉచిత టైలరింగ్, బ్యూటీ పార్లర్ శిక్షణను ఈ నెల 7 నుంచి నిర్వహిస్తున్నట్లు సంస్థ సంచాలకులు మహమ్మద్ అలీఖాన్ తెలిపారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన18-45 సంవత్సరాల మహిళలు అర్హులు. శిక్షణ కాలం 30 రోజులు, ఉచిత హాస్టల్, భోజనం, యూనిఫాం, టూల్ కిట్స్ అందజేస్తారు.కావాల్సినవి ఎస్ఎస్సి మెమో, రేషన్ కార్డ్, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, 4 ఫోటోలతో 07 ఏప్రిల్ 2026 నుంచి నమోదు చేసుకోవాలని కోరారు.ఫోన్: 8500165190 నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు.

